క్లుప్తంగా

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు



పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

తాండూరు టౌన్: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను స్థానిక బీజేపీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రపంచానికే పెద్దన్న పాత్ర పోషిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోదీకే దక్కిందన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేష్ కుమార్, కృష్ణ ముదిరాజ్, శాంత్‌కుమార్, రజినీకాంత్, సాహు శ్రీలత, లావణ్య, బాలప్ప, మల్లేశం, కిరణ్, రాజు, రవీందర్, శ్రీనివాస్, సాయిలు, శివ కుమార్, లల్లూ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి



బొంపల్లిలో విద్యార్థులతో చదివిస్తున్న ఇన్‌చార్జి ఎంఈఓ

దోమ: ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని ఇన్‌చార్జి ఎంఈఓ హరిశ్చందర్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని బొంపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి తరగతి గదులు, రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తెలుగు, ఇంగ్లిష్, గణితం ఎఫ్ఎల్ఎన్ వర్క్ షీట్స్ పరిశీలించి చదివించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్క నాటాలి



మొక్కను నాటుతున్న ఎంపీడీఓ

మోమిన్‌పేట: ప్రతి ఒక్కరూ మొక్కను నాటి వచ్చే తరానికి బహుమతిగా ఇవ్వాలని ఎంపీడీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మేకవనంపల్లిలో అమ్మ కే నామ్‌పే ఏక్ పెడ్ (అమ్మ పేరున ఒక మొక్క) కార్యక్రమంలో ఆమె మొక్కను నాటారు. చెట్లతో స్వచ్ఛమైన గాలి, నీరు అందుతుందని ఆమె చెప్పారు. కార్యక్రమంలో ఎంపీఓ యాదగిరి, ఈసీ వికాస్, కార్యదర్శి తదితరులు ఉన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



మూల విరాట్

కుల్కచర్ల: విశ్వకర్మ భగవాన్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కాళికాదేవాలయంలో విశ్వకర్మ స్వామికి మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వశాంతికి భగవానుడు సూచించిన మార్గం అందరికీ అనుసరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా హోమం నిర్వహించారు.

మర్పల్లిలో..

మర్పల్లి: మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం తరఫున మంగళవారం విశ్వకర్మ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్ముడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సరస్వతి శిశుమందిరం పూర్వ ఆచార్యులు వడ్ల నర్సింలు పాల్గొనివిశ్వకర్ముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధ్యతల స్వీకరణ



తహసీల్దార్ వెంకటేశ్‌ప్రసాద్

దుద్యాల్: మండల తహసీల్దార్‌గా ఉన్న దానయ్య ఇటీవల తాండూరు ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో బి.వెంకటేశ్‌ప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, యువకులు ఇరువురిని సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖాజా, నాయకులు వెంకటయ్య, నర్సింహ పాల్గొన్నారు.



కొడంగల్ : కడా కార్యాలయంలో వెంకట్‌రెడ్డి



కొడంగల్ : జెండా వందనంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి



పరిగి: మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్



బొంరాస్‌పేట: మెట్లకుంటలో పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ తదితరులు



అనంతగిరి: వికారాబాద్‌లో బీజేపీ ఆధ్వర్యంలో..

ఊరూరా సాయుధ సంబురాలు

భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులుబాసిన వీరుల చైతన్యం ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించింది. మంగళవారం ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాటి పోరాట గాథలను మననం చేసుకున్నారు. అటు భారతీయ జనతా పార్టీ విమోచన దినోత్సవంగా నిర్వహించింది. తమ పార్టీకి చెందిన నాయకులు ముఖ్య పట్టణాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. బీఆర్ఎస్ మాత్రం జాతీయ సమైక్యతగా వేడుకలు నిర్వహించింది. వామపక్ష పార్టీలు విలీన దినోత్సవం చేపట్టాయి. జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన, విమోచన, సమైక్యత, విలీన దినోత్సవాలు ఘనంగా జరిగాయి.

– సాక్షి, నెట్‌వర్క్



తాండూరు టౌన్: కార్యాలయంలో జెండావిష్కరణలో సబ్ కలెక్టర్ ఉమాశంకర్



తాండూరు టౌన్: పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో నాయకుల నినాదాలు



తాండూరు టౌన్: మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ స్వప్నాపరిమళ్



పెద్దేముల్: మండల పరిషత్ కార్యాలయం వద్ద..



మర్పల్లి: బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో



తాండూరు టౌన్: సీపీఎం ఆధ్వర్యంలో



ధారూరు: ఫారెస్టు రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ రాజేందర్

పట్టణాన్ని సుందరంగా మార్చాలి

మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్నాపరిమళ్

తాండూరు టౌన్: తాండూరు పట్టణాన్ని చెత్తా చెదారం లేకుండా సుందరంగా తీర్చి దిద్దాలని మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్నాపరిమళ్ అన్నారు. మంగళవారం స్వచ్ఛతా హి సేవా పక్షోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పదిహేను రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సైతం పాలు పంచుకోవాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. వార్డు ఆఫీసర్ల నేతృత్వంలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలకు చెత్త సేకరణపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి, కౌన్సిలర్లు రత్నమాల, నీరజ, విజయాదేవి, సోమశేఖర్, ప్రభాకర్‌గౌడ్, వెంకన్నగౌడ్, మేనేజర్ నరేందర్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ప్రవీణ్‌గౌడ్, టీఎంసీ రాజేంద్రప్రసాద్, సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



తాండూరులో నిర్వహించిన అవగాహన ర్యాలీ

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పూడూరు: నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీని అభివృద్ధి చేస్తానని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బాకాపూర్‌లో రూ.11 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. అవసరం ఉన్నచోట్ల సీసీ రోడ్డు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆనందం, నాయకులు రఘునాథ్‌రెడ్డి, శ్రీనివాస్, అజీం పటేల్, శ్రీనివాస్‌రెడ్డి, తిరుమలయ్య, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంటల లెక్క.. ఇక పక్కా



పంట వివరాల నమోదులో వ్యవసాయ అధికారులు (ఫైల్)

- ఈ క్రాప్ బుకింగ్‌పై అధికారుల ప్రత్యేక దృష్టి
- క్షేత్రస్థాయిలో పర్యటించి అంతర్జాలంలో వివరాల నమోదు
- మండలంలో 28 వేల ఎకరాలకు పైగా సాగు

దోమ: పంటల నమోదుతో పాటు అందుకు అవసరమయ్యే ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం ఈ క్రాప్ బుకింగ్ చేపట్టింది. ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి పంట నష్టం జరిగితే పరిహారం అందించేందుకు కూడా ఈ విధానం ఉపయోగపడుతుంది. ప్రభుత్వం అందించే సబ్సిడీలు పొందాలంటే ప్రతి రైతు తమ పంటలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. చేతికందిన పంట ఉత్పత్తులు విక్రయించాలంటే క్రాప్–బుకింగ్ అవసరం. ఇంతటి ప్రాధాన్యం ఉన్న పథకంపై రైతులు వేగంగా పంట నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

మండలంలో ఈ క్రాప్ పూర్తయిన పంటల వివరాలు (ఎకరాల్లో)	
వరి	13,200
పత్తి	2,470
మొక్కజొన్న	2,690
పెసర్లు	970
కందులు	2,335

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇప్పటికే ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతంగా కొనసాగిస్తుంది.

21 వేల ఎకరాల్లో నమోదు

మండల వ్యాప్తంగా మొత్తం 36 గ్రామ పంచాయతీ ఉన్నప్పటికీ అందులో 13,250 మంది రైతులున్నారు. వారందరూ ఆయా గ్రామాల్లో దాదాపు 28,800 ఎకరాలలో వివిధ పంటలను సాగు చేస్తున్నారు. వాటిలో సుమారు 21 వేలకు పైగా ఎకరాల్లో వ్యవసాయ అధికారులు పంట నమోదు చేసినట్లు ప్రకటించారు. ఈ సీజన్‌లో వర్షాలు సమృద్ధిగా కురవడంతో పంటలు కళకళలాడుతుండగా 85 శాతం పంట నమోదు పూర్తి అయ్యిందన్నారు. ఈ క్రాప్–బుకింగ్ ప్రక్రియ సైతం మండలంలో వేగంగా కొనసాగుతుందని, ఈ నెల 30వ తేదీ వరకు పంట నమోదు గడువు ఉంటుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

సెల్ఫీతో అప్‌లోడ్



పొలాల దగ్గరకు వెళ్లి రైతు సెల్ఫీ తీసుకొని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నాం. కొన్ని రోజులుగా వర్షాలు కురవడంతో కొంత మంది రైతులు వరి సాగుకు ఆటంకం కలిగింది. ప్రస్తుతం వారు వరి సాగులో నిమగ్నమయ్యారు. వారందరి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– చెన్నయ్య, ఏఈఓ, దాదాపూర్ క్లస్టర్

85 శాతం పూర్తి



ప్రతి రైతు పంట నమోదును పక్కాగా చేసుకోవాలి. ఇప్పటివరకు మండలంలో 85 శాతం పంట నమోదు పూర్తయింది. ఈ క్రాప్–బుకింగ్ వేగవంతంగా కొనసాగుతుంది. ప్రకృతి వైపరీత్యాలలో పంటలకు నష్టం జరిగితే పరిహారం కోసం ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి. చేసుకోకుంటే రైతులు నష్టపోతారు.

– ప్రభాకర్‌రావు, ఏఓ, దోమ



తాండూరు రూరల్: కరన్‌కోట్‌లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని సన్మానిస్తున్న యువకులు



వికారాబాద్‌లో పండ్ల విక్రయదారుల ఆధ్వర్యంలో..



కొడంగల్ రూరల్ : లాహోటి కాలనీ గణనాథుడు



కొడంగల్ రూరల్: నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

బొజ్జ గణపయ్య.. వెళ్లి రావయ్యా

నిత్య పూజలందుకున్న బొజ్జ గణపయ్యను గంగమ్మ ఒడిలోకి చేర్చేందుకు భక్తులు పోటీ పడ్డారు. అత్యంత వైభవంగా జిల్లాలో నిమజ్జనోత్సవాన్ని నిర్వహించారు. భక్తుల కోలాహలం, చిన్నారుల కేరింతల నడుమ గణపతి బప్పా మోరియా అంటూ శోభాయాత్ర శోభాయమానంగా సాగింది. చెరువులు, కాలువ వద్ద వినాయకుల వాహనాలు క్యూ కట్టాయి. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లో కొలువుదీరిన గణనాథులను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఆయా చోట్ల నిర్వహించిన లడ్డూ వేలంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



పరిగి: పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు



బషీరాబాద్ శోభాయాత్రలో యువకుల నృత్యాలు



ధారూరు: కేరెళ్లిలో వినాయక పూజలో..



పూడూరు: అంగడిచిట్టంపల్లిలో గణనాథుని వద్ద..



బొంరాస్‌పేట: నిమజ్జన ఊరేగింపులో విద్యార్థుల నృత్యం



వికారాబాద్ కొత్తగంజ్‌లో లడ్డూ దక్కించుకున్న ముస్లిం యువతి



అనంతగిరి: నిమజ్జనంలో భక్తుల కోలాహలం



అనంతగిరి: శోభాయాత్రలో సందడి



పరిగి: అయ్యప్ప కాలనీలో వేలంలో లడ్డూ దక్కించుకున్న భక్తుడు

విద్యార్థులకు అభినందన



ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

కొడంగల్ రూరల్: తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన దేశభక్తి గీతాల పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను మంగళవారం హుస్సేన్‌పూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి కొండన్న అభినందించారు. స్వాతంత్ర దినోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలో విద్యార్థులు ప్రతిభ చాటారని హెచ్ఎం క్రాంతికుమార్ తెలిపారు. దేశభక్తి గీతాల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రంతోపాటు జాతీయ జెండా బ్యాడ్జీలను అందజేశారు. విద్యార్థులు లక్ష్మి, శిరీష, అక్షయ, నవ్యశ్రీ, రాధిక, హంసిక, అవంతిక, వైష్ణవిలకు బహుమతులను ప్రదానం చేశారు.

బెల్టుల అందజేత

బషీరాబాద్: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి జీవన్గీ గ్రామంలో 300 మంది విద్యార్థులకు టై, బెల్టులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తనకు వచ్చే గౌరవ వేతనాన్ని పూర్తిగా విద్యార్థుల కోసం ఖర్చు పెడుతానని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మాణిక్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్‌నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్, పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రామ్‌రెడ్డి పాల్గొన్నారు.